విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాషపై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక



అనంతపురం 5
శ్రీ సత్యసాయి
శుక్రవారం 10 జూలై 2026

# రాప్తాడు మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి పై అధికార పార్టీ దండయాత్ర

- తెదేపా నోటి దూలతో అధికార దుర్వినియోగం
- నీ ఉడత ఊపులకు భయపడేదేలే అంటున్న నయనత రెడ్డి
- ఆధారాలతో సిద్ధంగా వస్తున్న ప్రకాష్ రెడ్డి అరెస్ట్ చేసిన పోలీసులు







రాప్తాడు, జూలై 9 (అనంత ప్రభ)

రాప్తాడు నియోజకవర్గం మాజీ శాసనసభ్యుల కు ఇటీవల ప్రభుత్వం గన్ మాన్లను తొలగించిన విషయం అందరికీ తెలిసిందే, కాగా మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి తన వ్యక్తిగత పనుల మీద ప్రొద్దుటూరు వెళ్లి తన సొంత కారులో అనంతపురం తిరిగి వస్తుండగా మార్గమధ్యంలో ఒక ట్రిప్పర్ అడ్డు రావడంతో డ్రైవర్ చాటిచక్కంగా ప్రమాదాన్ని తప్పించుకుని కారును పక్కకు ఆపివేసి ఆరా తీయగా అది తెదేపా ఎమ్మెల్యే కి చెందిన టిప్పర ని పసిగట్టిన మాజీ ఎమ్మెల్యే పోలీసులకు సమాచారం ఇవ్వగా ప్రభుత్వం మరియు అధికారులు పట్టి పట్టనట్లు వ్యవహరించడంతో తనకు ప్రమాదం ఉందన్న సమాచారాన్ని పలు మాధ్యమాల ద్వారా ప్రకాష్ రెడ్డి బహిర్గతం చేశారని వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకురాలు నయనత రెడ్డి అన్నారు. ఎక్కడైనా తమకు తెలియకుండా ప్రమాదవశాత్తు సంఘటన జరిగితే.... ఆ సంఘటన బాధితులు ఎవరైనా సరే బహిర్గతం చేయడం సర్వసాధారణమేనని ఆమె అన్నారు. ఇదిలా ఉండగా ఒక ప్రక్క అనంతపురం పర్యటనకు మంత్రి నారా లోకేష్ రావడం, వచ్చిన వెళ్లిన కొద్ది రోజులకే మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి గన్ మ్యాన్ లను తొలగించడం పై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని అదే క్రమంలోనే గన్ మాన్ లను తొలగించిన కొద్ది రోజులకే మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి కారు కు అధికార పార్టీ ఎమ్మెల్యే ఒక కంపెనీకి చెందిన ట్రిప్పర్ అడ్డు రావడంతో మరోసారి తెదేపా కక్షపూరిత రాజకీయాలు తేటతెల్లమయ్యాయని వైసిపి నాయకురాలు నయనతార రెడ్డి అన్నారు. దాంతో తనకు జరిగిన సమస్యను సంఘటనను ప్రజలకు తెలియజెప్పే ప్రయత్నం చేయడం కూడా తప్పేనా.... అని ఆమె ప్రశ్నించింది. కాగా సత్యసాయి జిల్లా తెదేపా ఇంచార్జ్ అంటూ సత్య సాయి జిల్లాపై ప్రశ్నించే హక్కు నాకు పొందంటూ ఎమ్మెస్ రాజు నోటి దూలతో అధికార దుర్వినియోగం చేస్తున్నారని నయనత రెడ్డి మండిపడ్డారు. రాప్తాడు నియోజకవర్గం మాజీ శాసన సభ్యుడిపై విమర్శలు గుప్పించడం పై ప్రకాష్ రెడ్డి ఒక ప్రెస్ మీట్ పెట్టి తనకు జరిగిన ప్రమాద సంఘటన మీడియా ద్వారా ప్రజలకు వివరించారని ఆమె అన్నారు. ఒక మాజీ శాసనసభ్యులపై హత్యాయత్నం జరిగిన ఘటనను ప్రభుత్వనికి వివరించే ప్రయత్నం చేశారని అయితే ఉన్నతఅధికారులు మాత్రం పచ్చ కండువా ముసుగులో పనిచేస్తున్నారని జరిగిన ప్రమాద సంఘటనపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై తన అభిప్రాయాన్ని మాజీ ప్రకాష్ రెడ్డి ప్రెస్ మీట్ ద్వారా ప్రజలకు తెలియజేసే ప్రయత్నం చేశారే తప్పా ఎక్కడ కూడా ఎవరిని అసభ్యంగా ప్రవర్తించలేదని ఆమె అన్నారు. అలాంటిది మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు నేను సత్య సాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అంటూ రాప్తాడు నియోజకవర్గం వైసిపి సమన్వయకర్తపై మరి ప్రత్యేకంగా రాప్తాడు నియోజకవర్గం పై... తనంతట తాను కలుగజేసుకొని నోటి దూలతో అధికార దుర్వినియోగం పాల్పడుతున్నారని నయనత రెడ్డి మండిపడ్డారు. తెదేపా తన అవినీతి అక్రమాలను కప్పిపుచ్చుకునేందుకు కక్షపూరిత రాజకీయాలకు తెర లేపడంతో రాప్తాడు మాజీ శాసనసభ్యులు మరో ప్రెస్ మీట్ పెట్టి ఎమ్మెస్ రాజు అగ్రిమెంట్ల ద్వారా కొనుగోలు చేసినటువంటి ఆస్తుల యొక్క అగ్రిమెంట్లు సమాచారాన్ని ఆధారాలతో సహా మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ మీడియా ద్వారా ప్రజల ముందు ఉంచే ప్రయత్నం చేశారని దాంతో మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు విచక్షణ కోల్పోయి రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి మనోభావాలు దెబ్బతినేలాగా దూషణల పర్వాన్ని కొనసాగించారని వైసిపి నయనతరెడ్డి మండిపడ్డారు. ఎవరైనా అధికారంలో ఉండి అధికార దుర్వినియోగం జరిగినట్లు కానీ లేదా ప్రభుత్వ ధనం దుర్వినియోగం అయినట్లు కానీ లేదా ప్రభుత్వ ఆస్తులు కొల్లగొట్టినట్లు పలు విమర్శలు వెళ్ళు వెత్తుతున్న సందర్భంలో సమస్యను సామరస్యంగా పరిశీలించుకోవాలి తప్పా నిజాలు నిర్భయంగా బహిర్గితం చేసిన ఒక వైసిపి ఎమ్మెల్యేపై దండయాత్ర చేయడం ఎంతవరకు సమంజసమని... రాప్తాడు నియోజకవర్గం సమన్వయకర్తగా నియోజకవర్గంలో జరుగుతున్న సంఘటనలు సమస్యలపై ప్రశ్నించే హక్కు మాజీ ఎమ్మెల్యేగా ప్రకాష్ రెడ్డి ఉంటుందని మా నియోజకవర్గంలో అది మా బాధ్యత అని నయనతరెడ్డి సూటిగా ప్రశ్నించారు. అయితే అధికార పార్టీ మడకశిర ఎమ్మెల్యే అదే తెలివిగా ఒక మాజీ ఎమ్మెల్యే అని కూడా చూడకుండా అసభ్యకరంగా మాజీ ఎమ్మెల్యే పై దుర్భాషలాడిన మాటలను అధికార యంత్రాంగంతో తోక్కిపెట్టి తమ అవినీతి అక్రమాలను నిరూపించాలంటూ మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి పై దండయాత్రే లక్ష్యంగా మడకశిర ఎమ్మెల్యే పోలీస్ వ్యవస్థను అడ్డుపెట్టుకొని తన వ్యక్తిగత దూషణలకు వాడుకుంటూన్నారని ఆమె అన్నారు. అక్రమ ఆస్తుల అగ్రిమెంట్ పత్రాలతో సహా అన్ని ఆధారాలను ప్రజల ముందుకు తీసుకువస్తున్న మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేయడమేంటని ఆమె ప్రశ్నించారు. ప్రకాష్ రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేయడమే కాకుండా మా ఇంటి పై పోలీస్ యంత్రాంగాన్ని ఉసిగొల్పడం ప్రజా వ్యవస్థను అప్రతిష్ట పాలు చేయడమే కాకుండా మా మనోభావాలను దెబ్బతీసేలాగా ప్రవర్తించడం సిగ్గుగా అనిపించలేదా అని వైసిపి సీనియర్ నాయకురాలు నయనత రెడ్డి అన్నారు. పిలవని పేరంటానికి వచ్చినట్టు ఎమ్మెస్ రాజు మీడియా ముందు మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి పై చేసిన వ్యాఖ్యలు మా మనోభావాలను దెబ్బతీసేలాగా ప్రవర్తించాడని నయనత రెడ్డిఅన్నారు. నీకు ప్రజలు ఓటు వేసి గెలిపించింది కక్షపూరిత రాజకీయాలను చేయడానికా అని నయనత రెడ్డి అన్నారు. నువ్వు గొంతు చించుకొని మాట్లాడినంత మాత్రాన నిజాల అబద్ధాలు కావని నీ ఉడత ఊపులకు భయపడేదే లేదని నయనత రెడ్డి హెచ్చరించారు. తెదేపా పార్టీ క్రమశిక్షణ గల పార్టీ అంటూనే రాప్తాడు నియోజకవర్గంలో కలగజేసుకొని మాజీ ఎమ్మెల్యే అని చూడకుండా నోటికి వచ్చినట్లు దుర్భాషలాడడం తెదేపా సంస్కారానికి అద్దం పడుతోందని నయనత రెడ్డి అన్నారు. ఏదైనా జరిగిన సమస్యపై గొంతు విప్పితే గొంతు నొక్కే ప్రయత్నంలోనే అరాచకాలు, ఆకృత్యాలు రెడ్ బుక్కుతో ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తూన్నారని ఆఖరికి తెదేపా ఓట్లు వేసి గెలిపించిన ప్రజలను కూడా వదిలి పెట్టడం లేదని వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకురాలు నయనత రెడ్డి అన్నారు

# ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు నివాసానికి వెళ్లిన ఎమ్మెల్యే అమిలినేని

అనంతపురం, జులై 9 (అనంత ప్రభ)

అనంతపురం ఈరోజు టీడీపీ యువ నేత రాష్ట్ర ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పై వైసీపీ మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి చేసిన ఆరోపణలను ఖండించిన మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుపై వైసీపీ తోపుదుర్తి చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ఇంటిముట్టడికి పిలుపునిచ్చిన ఎమ్మెస్ రాజు నివాసానికి చేరుకున్న ఎమ్మెల్యే అమిలినేని

ప్రజాస్వామ్యంలో విమర్శలు ప్రతి విమర్శలు చేసుకోవచ్చు కానీ, రాజకీయాల్లో నైతికవిలువలు లేకుండా అనుచిత వాక్యలు చేయడమే కాకుండా రెచ్చగొట్టేలా ప్రవర్తించిన తోపుదుర్తి ప్రకాష్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలి..

ఉమ్మడి అనంత జిల్లాలో ఎంతో మంది రాజకీయ నేతలు రాజకీయ విలువలతో పాలన సాగించారు. అలాంటిది ఈనాడు రాజకీయ విలువలు దిగజారే విధంగా వ్యక్తిగత వ్యాఖ్యలు ఆరోపణలు చేసుకోవడం, అందులోను కుల దూషణలు చేయడం, అరాచకాలు, అక్రమాలు, దౌర్జన్యాల సంస్కృతి గొడ్డలి పార్టీ నాయకులకే చెల్లుతుందన్నారు..

రాష్ట్రంలో శాంతి భద్రతలకు కూటమి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుంటే



వైసీపీ సైకోలు పదే పదే వాటికి విఘాతం కలిగించేలా ప్రవర్తిస్తూ, రౌడీయిజాన్ని ఫ్యాక్ష నిజాన్ని గంజాయి సంస్కృతిని పెంచి పోషిస్తున్నారన్నారు.

ఎస్సీ కులానికి చెందిన మడకశిర టీడీపీ ఎమ్మెల్యే, సత్యసాయి జిల్లా టీడీపీ అధ్యక్షుడు, టీటీడీ బోర్డు మెంబర్ ఎమ్మెస్ రాజుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని ఎమ్మెల్యే అమిలినేని పేర్కొన్నారు.

# యాడికిలో చేనేత కార్మికులకు ఉచిత మెగా వైద్య శిబిరం







యాడికి, జూలై 9 (అనంత ప్రభ)

చేనేత కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా యాడికిలో గురువారం చేనేత కార్మికుల కోసం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. జిల్లా హ్యాండ్లూమ్ అండ్ టెక్స్టైల్స్ శాఖ ఆధ్వర్యంలో, తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి సహకారంతో, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈ.బి. దేవి ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో 275 మంది చేనేత కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని వైద్యులు సూచించారు. వైద్య శిబిరంలో ఆర్థోపెడిక్ నిపుణులు డాక్టర్ జి.పి. హరికుమార్, జనరల్ మెడిసిన్ వైద్యురాలు డాక్టర్ టి. మానస, నేత్ర వైద్యురాలు డాక్టర్ వసంత, గైనకాలజిస్ట్ డాక్టర్ హిమబిందు, పల్మనాలజిస్ట్ డాక్టర్ సతీష్, చర్మవ్యాధుల నిపుణుడు డాక్టర్ రవితేజ వైద్య సేవలు అందించారు. కార్యక్రమంలో మండల తహసిల్దార్ ప్రతాప్ రెడ్డి, జిల్లా హ్యాండ్లూమ్ అండ్ టెక్స్టైల్స్ అధికారి వరప్రసాద్, ఏడి బసవరాజు, ఏడీఓ మురళీమోహన్, శ్రీనివాసులు, మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, టిడిపి సీనియర్ నాయకుడు గొర్తి రుద్రమ నాయుడు, మండల కన్వీనర్ దడియాల ఆది, సిపిఐ సీనియర్ నాయకుడు నీలూరు లక్ష్మయ్య, లింగం చంద్రశేఖర్, మామిళ్ళ నారాయణస్వామి, యాడికి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పరమేష్, తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీనివాసులు, పీహెచ్ఎన్ శోభకుమారి, హెల్త్ సూపర్వైజర్లు రాంప్రసాద్ గౌడ్, మేరీ విజయకుమారి, మద్దిలేటి, ఏఎన్ఎంలు, ఎంఎల్హెచ్పీలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

# తమ ప్రచారంలో చుసిన డంప్ యార్డ్ ను తొలగిస్తాం

అనంతపురం, జులై 9 (అనంత ప్రభ)

అనంతపురం. అనంతపురములో గత ఇరువై ఐదు సంవత్సరాలుగా పాలకులు డంపింగ్ యార్డ్ సమస్యను పరిష్కరిస్తామని చెప్పిన కనీసం ఆచరణలో కూడా పెట్టలేదు. అయితే 2024 ఎన్నికలలో అనంతపురం ఎమ్మెల్యే అభ్యర్థిగా దగ్గుబాటి ప్రసాద్ ప్రచారానికి వచ్చినప్పుడు ఈ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. మేం కూడా గతంలోని ఎమ్మెల్యేల లాగానే మాట చెప్పి తప్పుతారని అనుకున్నాము. కానీ దగ్గుపాటి ప్రసాద్ ఎమ్మెల్యే కాగానే ఇచ్చిన మాట ప్రకారం డంపింగ్ యార్డ్ సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తున్నారు. మాకు ఇప్పుడు డంపింగ్ యార్డ్ సమస్యకు శాశ్వత పరిష్కారం దగ్గుపాటి ప్రసాద్ చూపిస్తారని పూర్తి విశ్వాసం ఉంది. ఇప్పుడు కొంతమంది రాజకీయ నాయకులు పని జరగలేదు కదా ఇంకా పరిష్కారం చూపించలేదు కదా అని చెప్తున్నారు. గతంలోని ఎమ్మెల్యేల మాధురి మాట చెప్పి తప్పుకోకుండారాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మంత్రి



నారా లోకేష్ గ మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ గారి దృష్టికి అనేకసార్లు సమస్యను తీసుకెళ్లారు. సమస్య పరిష్కారానికి ముందుకు అడుగులు వేశారు. ఈ డంపు యార్డ్ వల్ల గాలి కాలుష్యం, నీటి కాలుష్యం, భూమి కాలుష్యం విపరీతంగా పెరిగి ప్రజలు తీవ్ర అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్న నేపథ్యంలో దగ్గుబాటి ప్రసాద్వాగ్దానం చేశారు ఆ వాగ్దానాన్ని నిలబెట్టుకున్నందుకు

కూటమి ప్రభుత్వానికి అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

# ధర్మవరంలో ఘనంగా ఏబీవీపీ 78వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ధర్మవరం, జూలై 9 (అనంత ప్రభ)

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) 78వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం ధర్మవరంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాలేజ్ సర్కిల్ నుంచి గాంధీనగర్ వరకు భారీ విద్యార్థి ర్యాలీ నిర్వహించగా, వందలాది మంది విద్యార్థులు, ఏబీవీపీ కార్యకర్తలు, విద్యాభిమానులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి పూర్వ రాష్ట్ర ఏబీవీపీ విద్యార్థి నాయకులు, మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ... 1949 జూలై 9న ప్రారంభమైన ఏబీవీపీ నేడు ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థి సంస్థగా ఎదిగి, దేశభక్తి, సేవాభావం, క్రమశిక్షణ, వ్యక్తిత్వ వికాసం అనే ఉన్నత విలువలతో కోట్లాది మంది విద్యార్థులను తీర్చిదిద్దుతోందని అన్నారు. విద్యార్థులు కేవలం విద్యలోనే కాకుండా సమాజ సేవ, జాతీయ చైతన్యం, నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యతల పట్ల అవగాహన పెంపొందించుకోవడంలో ఏబీవీపీ కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. విద్యార్థి సమస్యల పరిష్కారంతో పాటు విద్యా వ్యవస్థ బలోపేతానికి, దేశ అభివృద్ధికి అవసరమైన సృజనాత్మక ఆలోచనలను ముందుకు తీసుకువస్తూ నిరంతరం ఉద్యమిస్తోందని తెలిపారు. విద్య -- వ్యక్తిత్వ వికాసం -- సేవ అనే సిద్ధాంతంతో పనిచేస్తున్న ఏబీవీపీ, దేశ నిర్మాణంలో యువత పాత్రను మరింత



బలోపేతం చేస్తోందని హరీష్ బాబు అన్నారు. భారతీయ సంస్కృతి, జాతీయత, సామాజిక బాధ్యతలను యువతలో పెంపొందిస్తూ భావి భారత నిర్మాణానికి బలమైన పునాదులు వేస్తున్న సంస్థగా ఏబీవీపీ నిలిచిందని కొనియాడారు. అనంతరం ఏబీవీపీ జెండాకు వందనం చేసి, సంస్థ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులు దేశభక్తి నినాదాలతో ఉత్సాహంగా పాల్గొని ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ ఏబీవీపీ నాయకులు బిల్లే రవి, మురళి గౌడ్, శంకర చంద్ర, ఏబీవీపీ జిల్లా కన్వీనర్ గిరి వాల్మీకి, నగర కార్యదర్శి శివ, బిజెపి మండల అధ్యక్షులు గొట్లూరు చంద్ర, ప్రకాష్ గౌడ్, జూటూరు వెంకటేష్, నారా కొండయ్య చౌదరి, ఏబీవీపీ నాయకులు విష్ణు చరణ్, విశ్వనాథ్, సంతోష్, హితేష్, సాయి, విద్యార్థులు, కార్యకర్తలు, అధ్యాపకులు, పలువురు ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు